

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## గ్యాస్ లీకేజీతో ఇల్లు దగ్ధం



నగరి, జనవరి 9 ప్రభాతవార్త: మున్సిపల్ పరిధి కరకంటాపురం రాములవారి గుడి వీధిలోని పి.నాగమ్మ అనే మహిళకు చెందిన ఇంటిలో అగ్ని ప్రమాదం సంభవించింది. గ్యాస్ లీకేజీ సమయంలో నిప్పు తగలడంతో ఇంట్లోని వస్తు సామగ్రి, నిత్యావసరకులకు నిప్పంటుకుని అగ్ని ప్రమాదానికి చోటు చేసుకుంది. వెంటనే స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక వాహనం సాయంతో వారు మంటలు అదుపు చేశారు. అగ్నిమాపక అధికారి మస్తాన్ తెలిపిన వివరాల మేరకు రూ.లక్ష మేర నష్టం సంభించగా రూ.2 లక్షల మేర ఆస్తులు రక్షించారని తెలిపారు.

## విద్యార్థి ఆత్మహత్య



బంగారుపాళ్యం, జనవరి 9 ప్రభాతవార్త: తల్లిదండ్రులు కొడ్తారనే భయంతో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం సదకుప్పం గ్రామంలలో చోటుచేసుకొంది. గ్రామంకు చెందిన సురేష్ కుమారుడు హేమచందు(14) ఇంటిలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హేమచందు అరగొండ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి తల్లిదండ్రులు సురేష్, పద్మలు కూలీ పనులకు వెళ్తూ గ్రామానికి గ్యాస్ సిలెండర్ వాహనం వస్తుందని గ్యాస్ సిలెండర్ కొనుగోలు చేయాలని హేమచందుకు 2 వేల రూపాయలు ఇచ్చారు. ఆ నగదును హేమచందు దారబోసుకొన్నాడు. ఈ విషయం నాన్నమ్మ లక్ష్మమ్మకు తెలపగా మీ అమ్మనాన్నలు ఇంటికి వస్తే నిన్ను కొడ్తారని చెప్పింది. దీంతో హేమచందు భయాందోళనకు గురై ఇంటిలోని ఇనుపచువ్వకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. క్షణికావేశంలో హేమచందు మృత్యువాత పడ్డాడు. ఎస్‌హెచ్‌ఓ ధనంజయనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా

# మళ్లీ సీఎం జగనే

### మంత్రి పెద్దిరెడ్డి



వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులుఅర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

సదుం,జనవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పైన ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని రాష్ట్ర విద్యుత్, అటవీ పర్యావరణ,భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం సదుం మండలంలో ఆయన పల్లెబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన సదుంలోని బస్టాండులో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులులు అర్పించారు. అనంతరం ఆయన తిమ్మానాయనపల్లె, గొంగివారిపల్లె, అమ్మగారిపల్లె, రెడ్డివారిపల్లె, చింతపర్తివారిపల్లె పంచాయతీలలోని గ్రామాలలో పర్యటించారు. ఈసందర్భంగా ఒంటిల్లు వద్ద తాగునీటి పథకాన్ని, దిగువకురవపల్లె, సజ్జలవారిపల్లె,అమ్మగారిపల్లె, బందార్లవారిపల్లె,రెడ్డివారిపల్లె, పిడిగోవులవారిపల్లె, చింతపర్తివారిపల్లెల్లో రూ.8.50లక్షల చొప్పున వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాలను, కలకటవారిపల్లెలో రూ.35లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని, రెడ్డివారిపల్లెలో ఆర్‌బీకేను ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాలలో ప్రజలు ఇచ్చిన వినతులు స్వీకరించారు. కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ 341 రోజులలో 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల ఇబ్బందులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించారని పేర్కొన్నారు. పాదయాత్ర ఫలితంగానే వైసీపీ ఎన్నికల మానిఫెస్టో సిద్ధం చేసిందని ప్రజల కష్టాల మేరకు వారికి అవసరమైన హామీలు ఇచ్చి వాటిని అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. కార్యక్రమాలలో జడ్పీ చైర్మెన్ శ్రీనివాసులు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడుపెద్దిరెడ్డి, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, అటవీశాఖ మాజీ డైరెక్టర్ వల్లివేడురాజారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచిలు మురళీరెడ్డి, నర్మద, వరలక్ష్మి,హనుమంతురెడ్డి, రేణుకలు, వైఎస్ ఎంపీపీలు ధనంజయరెడ్డి,అమరావతిపుత్రాజు, ఎంపీటీసీలు మంగమ్మ, విజయలక్ష్మి,మాజీ ఎంపీపీ వెంకటస్వామి, సీహెచ్‌సీ చైర్మెన్ కృష్ణారెడ్డి,బోయకొండ ఆలయ కమిటీ సభ్యుడు వెంకటరమణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, డాక్టర్ఇందాద్,సింగిల్‌విండోఅధ్యక్షుడు తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి,వాసు,కువైట్‌హరినాథరెడ్డి,ఎంపీడీఓ వరప్రసాద్, ఏపీడీ శ్రీనివాసులు, ఏపీఓ శివశంకర్, ఏపీఎం హరిప్రసాద్,తహశీల్దారు చంద్రశేఖర్, కరంటుబాబు,శివానందరెడ్డి,సయ్యద్‌భాషా, కాలేషా, ఖమురుద్దీన్, అంజాద్, బావాజీ,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'ముందస్తు'పై ఊహాగానాలకు చెక్!

### రాజకీయపార్టీల నేతల్లో అలజడికి పుల్‌స్టాప్

ప్రభాతవార్త-తిరుపతి: రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలపై ఇప్పటి వరకు అన్ని రాజకీయపార్టీల నేతల్లో (అధికార వైసిపి తప్ప)జరుగుతూ వచ్చిన ఊహాగానాలకు చెక్‌పడినట్లేనని తెలుస్తోంది. నేతల్లో ఎన్నికల టెన్షన్‌కు పులస్టాప్ పడింది. తాజాగా సోమవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ముందస్తు ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్ళే ఉద్దేశ్యం లేదని తేల్చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్రకు నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న సజ్జల రామకృష్ణారెడ్డి ముందస్తుపై ఇప్పటి వరకు జరుగుతున్న అపోహలపై తేల్చేశారు. ప్రజలు తమకు ఐదేళ్ళ పరిపాలనకు తీర్పునిచ్చారని, జగన్ పూర్తికాలం పాలన సాగిస్తారని ముందస్తు ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కావాలనే ముందస్తు ఎన్నికల ప్రకటనలు చేస్తున్నాయని కూడావిమర్శించారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం, జనసేన పార్టీలతో బాటు బిజెపి నాయకులు కూడా తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముందుగానే ప్రజలను కలిసి తమ పార్టీ చేసే మంచిపనులు, ప్రజలు ఆదరించి అవకాశం ఇస్తే గతం కంటే భిన్నంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తామని ప్రచారం మొదలుపెట్టారు. ఓ వైపు అధికార పార్టీ నేతలు గడపగడపకు కార్యక్రమం పేరుతో ప్రజల వద్దకు వెళుతుంగా,



ప్రతిపక్ష పార్టీ ఇదేంఖర్మరాష్ట్రానికి పేరుతో ప్రజల మధ్యనే ఉంటోంది. ఇక జనసేన పార్టీ జనవాణి పేరుతో ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది. అన్ని పార్టీలు కూడా ఓ వైపు పాదయాత్ర పేరుతో ప్రజల్లో ఉండి సాధకబాధకాలు తెలుసుకునే ప్రయత్నం చేసే దిశగా కార్యాచరణ రూపొందించారు. కొన్ని పార్టీల నేతలకుటుంబసభ్యులు ఇప్పటికే పాదయాత్ర చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఇప్పటికే అధికార వైసిపి తరపున కొందరు నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండగా, ప్రతిపక్ష పార్టీ నేతలు తగ్గేదిలేదంటూ ప్రజలకు జరుగుతున్న మోసాలపై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రచారం మొదలుపెట్టేశారు. ఈ నేపధ్యంలో అధికార వైసిపిలో ప్రముఖ నేత ముందస్తుపై తేల్చేయడంతో మరో ఏడాది కాలంలో అన్ని రాజకీయపార్టీలు ప్రజలకు చేరువకావడానికి, ఓటుబ్యాంకు ప్రధానంగా పనితీరును మార్చుకుంటున్నాయి. మరీ రానున్న రోజుల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో రాజకీయం ఎలా మారుతుందనేది అటు ఓటర్లలో ఇటు పార్టీల కార్యకర్తల్లో మాత్రం హైటెన్షన్.

## స్పందనకు 177 వినతులు




చిత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ హరినారాయణన్ ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమంకు ఈ వారం జిల్లా నలుమూలల నుండి ప్రజలు సమస్యలపై కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, డిఆర్‌ఓ రాజశేఖర్, జిల్లా అధికారులకు కలిసి 177 వినతిపత్రాలు అందజేశారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిశీలించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు సత్వరం సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంకు రెవెన్యూకు సంబంధించి అత్యధికంగా 73, హౌసింగ్ 10, విద్యాశాఖ 5, వైద్య ఆరోగ్యశాఖ 2, పశుసంవర్ధకశాఖ 2, రేషన్‌కార్డులు, పెన్షన్లపై 71, ఎంప్లాయిమెంట్ కార్యాలయం 2, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ 1, ఇతర శాఖలకు సంబంధించి 9 అర్జీలు అందాయి.

## స్పందన అర్జీలను పరిష్కరించండి : కలెక్టర్



తిరుపతిరూరల్, జనవరి 09 ప్రభాతవార్త: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిరచాలని కలెక్టర్ వెంకట రమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 75 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యధర్శి అర్జీలపై తరచూ సమీక్షిస్తున్నారని తెలిపారు. స్పందన అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమమే వైసిపి అజెండా : మంత్రి ఆర్.కె.రోజా

విజయపురం, జనవరి 9 ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలే వైసిపి ఎజెండా అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని క్షూరికాపురం పంచాయతీలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలిపే కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నగరి నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పింఛను, అమ్మఒడి తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. జిఒ నెంబరు 1పై తెలుగుదేశం పార్టీతో పాటు కొందరు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజల భద్రత కోసం ప్రత్యామ్నాయ మార్గాలు సూచిస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు నిర్దేశించిందని తెలిపారు.



వృద్ధురాలికి పింఛను అందిస్తున్న మంత్రి రోజా

జాతీయ రహదారులపై సభలు, ర్యాలీలకు అనుమతులు ఇవ్వరాదని, ప్రజలకు ఇబ్బందులు లేని పబ్లిక్ గ్రౌండ్స్, ప్రత్యామ్నాయ ప్రైవేటు స్థలాలు నిర్వహించాలని సూచించిందని తెలిపారు. మునిసిపల్, పంచాయతీ రోడ్లు ఇరుకుగా వున్నందున పబ్లిక్ మీటింగ్‌లు పెట్టడం ప్రజలకు శ్రేయస్కరం కాదని పేర్కొందని తెలిపారు. అనంతరం ఆమె జిఎంపురం ఎస్టీ కాలనీలో గడప, గడ పకు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సెల్వి గజమాలతో ఘనం గా సత్కరించారు. పెంచిన పింఛను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మంజు బాలాజీ, సింగిల్ విండో అధ్యక్షుడు హరిబాబునాయుడు, మండల వైసిపి అధ్యక్షుడు గోపినాథ్, తహశీల్దారు అమరేంద్రబాబు, ఎంపిడిఒ సతీష్, నాయకులు పాండ్యన్, రమేష్‌రెడ్డి, గోవర్ధన్‌నాయుడు, బాలకృష్ణానాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి టిఎన్‌ఎస్‌ఎఫ్ యత్నం

చిత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన విస్మరించిన ప్రభుత్వంకు బుద్ధి చెప్పడానికి తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్‌ల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముట్టడికి విద్యార్థి సంఘాలు యత్నించాయి. విద్యార్థి సంఘాల కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంను పోలీసులు అడ్డుకొని టిఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగు యువత నాయకులను టుటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్యకర్తలను పోలీసులు రోడ్డుపై ఈడ్చుకొని వాహనాల్లో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగ సమస్య, జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీ నిర్వహణ తదితర డిమాండ్లతో కలెక్టరేట్‌ను ముట్టడించాలని తెలుగు యువత తెలుగు విద్యార్థి సంఘాలకు పిలుపునివ్వడంతో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో టిఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగు యువత నాయకులు సోమవారం కలెక్టరేట్‌కు చేరుకొన్నారు. అప్పటికే అక్కడికి చేరుకొని సిద్ధంగా వున్న పోలీసులు టిఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగు యువత నాయకులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకొని వెళ్ళకుండా అడ్డుకొన్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. చివరికి పోలీసులు టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులను ఈడ్చుకెళ్ళి వాహనాల్లో వేసుకొని పోలీస్ స్టేషన్‌కు బయలుదేరారు. పోలీసులు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు ప్రభు, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు జగన్, శ్యామ్, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచెంగాళమ్మ దేవస్థానంలో

# బంగారుతాపడం పనులు ప్రారంభం



సూళ్లూరుపేట, జనవరి 9 ప్రభాతవార్త

తెలుగు, తమిళ భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో అమ్మణ్ణి ఆలయ గర్భగుడి గోపురానికి బంగారు తాపడం చేసే పనులను సోమవారం ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ దంపతులు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసిన అనంతరం తాపడం చేసిన అమ్మణ్ణి విగ్రహాలను తీసుకెళ్లి గోపురానికి అమర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా దేవస్థానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అమ్మణ్ణి గోపురానికి బంగారు తాపడం చేయడం తమ పూర్వజన్మ సుకృతమని ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. తాపడం పనులు పూర్తయిన తర్వాత ఫిబ్రవరి 22, 23 తేదీల్లో లక్ష కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించి, కుంభాభిషేక కార్యక్రమాన్ని జరపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎం పద్మజ, బండి సునీత, ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి, గోగుల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి

### మృతుడు ఛత్తీస్‌ఘడ్ వాసిగా అనుమానం...?



రేణిగుంట, జనవరి 9 ప్రభాతవార్త: రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ గాజులమండ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైట్ ఫీల్డ్ వెంచర్ లే అవుట్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటికి సంబంధించిన సంపులో పడి సుమారు 35-40 సంవత్సరాల మధ్య వయసు కలిగిన యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ఐ ధర్మారెడ్డి కథనం మేరకు.. తూకివాకం వైట్ ఫీల్డ్ వెంచర్‌లోనిర్మాణంలో ఉన్న ఇంటి నీటి సంపులో ఓ యువకుడు బోర్లా పడి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని మృతదేహాన్ని సంపు నుంచి వెలుపలికి తీశారు. మృతి చెందిన వ్యక్తి తెల్ల రంగు బనియన్, నీలం రంగు, ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడు. అంతకు మించిన ఆధారాలు లభించలేదు. మృతి చెంది రెండు రోజులై ఉండొచ్చని పోలీసులు అంటున్నారు. మృతుడు ఛత్తీస్‌ఘడ్ వాసిగా భావిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని శవ పరీక్ష నిమిత్తం తిరుపతి రుయాకి తరలించారు. వీఆర్‌వో చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## మహిళా వర్సిటీ ఇన్చార్జి ఉపకులపతిగా ఆచార్య కె. రాజా రెడ్డి



తిరుపతి (విద్య), జనవరి 9, ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ప్రస్తుతం ఆచార్య దువ్వూరు జమున పదవీకాలం ఈ నెల 7 తేదీతో ముగిసింది. దీనితో రాష్ట్ర ఉన్నత విద్యామండలి రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల ఉపకులపతుల పదవులు ఖాళీగా ఉండటంతో ఇంచార్జిను నియమించింది. ఇందులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్యకే రాజా రెడ్డిని ఇంచార్జి ఉపకులపతిగా నియామక ఉత్తర్వులు ఇచ్చింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆచార్య దువ్వూరు జమున ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల కాలంలో బోధన, పరిశోధన రంగాల్లో విస్తృతంగా అభివృద్ధిని సాధించి జాతీయ స్థాయి నాక్ కమిటీచే ఏ ప్లస్ గ్రేడ్‌ను సాధించింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విజయవంతమైన ఉపకులపతిగా ఆచార్య జమున పేరు గడించారు. నేటితో ఆమె పదవి కాలం ముగియడంతో మహిళా వర్సిటీ ఇంచార్జి ఉపకులపతిగా ఆచార్య రాజారెడ్డి ప్రొఫెసర్ దువ్వూరు జమున నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని, వివిధ విభాగాల అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు, ఇతర నాన్ టీచింగ్ స్టాప్ పాల్గొన్నారు. ఎస్‌పిఎంవివి టీచర్స్ రాజా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపవచ్చు : కలెక్టర్



తిరుపతిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త: ఎం.ఎల్.సి. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపవచ్చునని, నమోదుకు కూడా అవకాశం ఉందని కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రకటించిన గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్ల జాభితాపై రాజకీయ పార్టీలతో ఇ.ఆర్.ఓ, ఎయిఆర్‌ఓలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో రాజకీయ పార్టీలు సూచించిన అభ్యంతరాలను జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హత లేని గ్రాడ్యుయేట్ ఓటర్లను 3297 మందిని గుర్తించి తొలగించామని తెలిపారు. నేడు రాజకీయ పార్టీల అభ్యర్ధల మేరకు మరోమారు పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తామన్నారు. సమావేశంలో నగరపాలక కమీషనర్ అనుపమ అంజలి, డిఆర్వో శ్రీనివాసరావు, ఆర్డీఓ కనకనరాసారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఎన్నికల సూపరింటెం డెంట్ పరమేశ్వరస్వామి, అర్బన్ తహశీల్ధార్ వెంకటరమణ, రాజకీయ పార్టీల నేతలు ప్రమీళమ్మ, వెంకటనరసింహులు, కందారపు మురళి, మనోహరాచారి, మురళి, వరప్రసాద్, ఎన్నికల డిటి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలపై సిద్ధంకండి : :జెఇఓ వీరబ్రహ్మాం



తిరుపతి,జనవరి 9ప్రభాతవార్త: తిరుపతిలోని టిటిడి అనుబంధ ఆలయాల్లో ఈనెల 28న రథసప్తమి పర్వదిన వేడులకు ఆలయాల్లో అన్ని ఏర్పాట్లుచేయాలని జెఇఓ వీరబ్రహ్మాం సూచించారు. సోమవారం సాయంత్రం టిటిడి స్థానిక ఆలయాల అధికారులతో వర్చువల్‌గా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

## నవరత్నాలతో ప్రతి ఇంటికి లబ్ది

### -పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు



ఐరాల, జనవరి 9 ప్రభాతవార్త:

నవరత్నాలు కార్యక్రమం ద్వారా అర్హులందరికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి లబ్ది చేకూరి ం దని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చిగరపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని చిగరపల్లె, చిగరలపల్లె ఎస్సీ వాడ,కొత్త అగరంపల్లె, తిరువణంపల్లె, తిరవణంపల్లె బీసీ కాలనీ గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే బాబు గడప గడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంను నిర వ్వహించారు. జగన్ ప్రజా సంకల్పయాత్ర ముగిసి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే చిగరపల్లెలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చింతం మోహన్, ఎంపీడీఓ నిర్మలాదేవి,తహశీల్దార్ సుశీల, మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి, వైస్ ఎంపీపీ నిత్య, నాయకులు గణేష్ ప్రసాద్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ధనచంద్రారెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిఓనెం.1 సత్వరం ఉపసంహరణ : బిజెపి డిమాండ్

పెనుమూరు, జనవరి 9 ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం తీసుకువచ్చిన చికటీ జిఓనెం.1ను సత్వరం ఉపసంహరించుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు గుత్తా వాసుదేవనాయుడు డిమండ్ చేశారు. సోమవారం స్థానిక బిజెపి కార్యాలయంలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల పోరాటాలు అడ్డుకోవాలని ప్రభుత్వం చూస్తోందని ఇందుకై అన్ని పార్టీలు ఏకమై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జానకీరామ్, రఘు, రెడ్డప్ప, గురుమూర్తి, రామకృష్ణమనాయుడు, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 14 సమస్యలు



చిత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త: చిత్తూరు నగర సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధ్యక్షతన నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఈ వారం ప్రజల నుండి 14 సమస్యలు అందాయి. ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించిన కమీషనర్ డాక్టర్ జె.అరుణ వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజారోగ్యం విభాగంకు సంబంధించి 4, రెవెన్యూ 3, టిపిఓ 3, మెప్మా 2, ఇంజనీరింగ్, అకౌంట్స్‌కు సంబంధించి ఒకొక్కటి సమస్యలు కమీషనర్ డాక్టర్ జె.అరుణకు అందాయి.

## జగన్ పాదయాత్ర సువర్ణ అధ్యాయం

గుడిపాల, జనవరి 9 ప్రభాతవార్త:



రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం గతంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యా యంగా నిలిచిందని ఎంపిపి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పాదయాత్ర ముగిసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం ఎంపిపి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర పాదయాత్రలో సిఎం వైఎస్ జగన్ ప్రజల కష్టాలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల కష్టాలు తీర్చడానికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం విజయం వైకాపాను వరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శింబు, శేఖర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు దారికై అధికారులకు వినతి



రామకుప్పం, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని బగళనత్తం గ్రామంలో స్మశాన వాటికకు దారి సౌకర్ యం కల్పించాలని సర్పంచ్ రాజగోపాల్ సోమవారం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గ్రామంలో బిసి, ఎస్సీ, ఓసి కులాలకు స్మశాన వాటికకు దారి లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంసి డైరెక్టర్ సురేష్‌రెడ్డి, నేతలు కేశవరెడ్డి, రాజగోపాల్ పాల్గొన్నారు.

## రొంపిచెర్ల పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



రొంపిచెర్ల, జనవరి9ప్రబాతవార్త

చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి సోమవారం రొంపిచెర్ల పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేశారు. రెండు రోజుల క్రితం వైకాపా తెదేపా వర్గాల ఘర్షణ సందర్భంగా ఆయన విచ్చేశారు. ఘటన జరిగిన ప్రదేశాలను తిరిగి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా కేసులు తప్పవన్నారు. బ్యానర్ల చించివేత కేసులో నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని సూచించారు. అనంతరం బందోబస్తులోఉన్న సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో కల్లూరు సర్కిల్ సీఐ ఆశీర్వాదం, ఎస్సైలు శ్రీనివాస్, రవిప్రకాష్‌రెడ్డి,ఏఎస్‌ఐలు తులసీరామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నుంచి యాభై కుటుంబాలు వైకాపాలో చేరిక



కుప్పం, జనవరి 9 ప్రభాతవార్త

గుడుపల్లె మండలం యామనూరు పంచాయతీకి చెందిన మాజీ ఎంపిటిసి సరోజమ్మ మునివెంకటప్ప అధ్వర్యంలో సుమారు యాభై కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నుంచి వైకాపాలో చేరారు. ఈసందర్భంగా వారిని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పార్టీ కండువాలు కప్పి సాదర ంగా ఆహ్వానించారు. సిఎం జగనన్న చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై తాము వైకాపాలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవి, జడ్పీటిసి కృష్ణమూర్తి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## జాతీయ లీడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలుగా ప్రజ్ఞ విద్యార్థులు

కుప్పంరూరల్, జనవరి 9 ప్రభాతవార్త



తెలంగాణా రాజధాని హైదరాబాద్‌లో జరిగిన జాతీయ లీడ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కుప్పం ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ శశికళ, ఛైర్మన్ డా॥ రూప్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఛైర్మన్ డా॥ రూప్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలోని వివిధ లీడ్ పాఠశాలలకు సంబంధించి హైదరాబాదులో జాతీయ స్థాయి పోటీలు జరిగాయన్నారు. సుమారు రెండు వేల పాఠశాలలకు చెందిన ఎనభైవేలమంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. తమ పాఠశాల విద్యార్థినులు కోడింగ్‌కు సంబంధించి వరల్డ్ కరెన్సీ యాప్‌ను రూపొందించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో విజేతలుగ నిలిచిన నవ్య, హిమవర్షలకు మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, నగదుబహుమతి, ట్రోఫీ అందించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులను అభినందించారు.

## కెఇసి ఛైర్మన్ బిసి నాగరాజ్‌చే 15వేల ఆర్థికసాయం

కుప్పంరూరల్, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని గరిగచీనేపల్లి జడ్పీ హైస్కూల్‌కు చెందిన సుగుంధి, కావ్య అనే విద్యార్థినులు వచ్చే నెల బీహార్‌లోని పాటా న్లో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా॥ మహేష్ బాలికల ఆర్థికస్థితిని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్, వైస్ ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో సోమవారం బాలికలకు కెఇసి ఛైర్మన్ బిసి నాగరాజ్ 15వేల ఆర్థికసాయం అందించారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి కుప్పానికి మంచిపేరు తేవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కెఇసి ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా॥ మహేష్, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



చౌడేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని దాతలు కొండూరు శాంతమ్మ, సునీతలన్నారు. మేకలచిన్నేపల్లి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రూ. 35వేలు విలువ చేయు క్రీడాదుస్తులందించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లి, ఉపాధ్యాయులు శివరాత్రి వీరభద్రయ్య, దామోధరం, శ్రీనివవాసులు, లింగమూర్తి, చంద్రశేఖర్, పురుషోత్తమ్, స్థానికులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చరిత్రలో సువర్ణ అధ్యాయం

పాలసముద్రం, జనవరి 9 ప్రభాతవార్త:

ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసి సువర్ణ అధ్యాయం లిఖించారని వైస్ ఎంపిపి శేఖర్ మందడి పేర్కొన్నారు. సిఎం వైఎస్ జగన్ చేపట్టి పూర్తి చేసిన పాదయాద్ర నాలుగు సంవత్సరాలు పూర్తయి నేపథ్యంలో సోమవారం వైఎస్ ఎంపిపి శేఖర్ మందడి దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి చలించిన సిఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం వారి సంక్షేమం కోసం పలు పథకాలను చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్బుగలన్, ఎంపిటిసీ గోవిందరాజులు, మునస్వామినాయుడు, చంద్రరాజు, గాలిమహేష్, పళని, గోపినాధ్, రాజమణి, యువరాజ్, సుఖందర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘననివాళులు

చిత్తూరురూరల్, జనవరి 9 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 40 ఏళ్ల క్రిత రామరాజ్య స్థాపనకు వేసిన పునాదిని స్మరించుకొంటూ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పటి నుంచి మహిళలకు ఆస్తిహక్కు, ప్రభుత్వ రాజకీయ రిజర్వేషన్ నందు 33శాతం, రెండురూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహనిర్మాణ పథకం తదితర పథకాలను ప్రవేశపెట్టిన ఘనత రామారావుకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్, ఎస్సీ సెల్‌నియోజకవర్గ అధ్యక్షులు రాజా, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమం విస్మరించిన వైసిసి ప్రభుత్వం

చిత్తూరురూరల్, జనవరి 9 ప్రభాతవార్త:

బిసి హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమంను వైకాపా ప్రభుత్వం విస్మరించిందని ఓబిసి రాష్ట్ర కార్యదర్శి అట్లూరిశ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బిసి సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జిల్లా ఓబిసి మోర్చా ఆద్వర్యంలో నిరసన చేపట్టారు. బిసి హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, వసతులు కరువయ్యాయని, హాస్టళ్ల వద్ద ప్రహరీ సరిగ్గాలేక వర్షాల సమయంలో నీరు హాస్టళ్లలోకి రావడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే ఆరోగ్య సమస్యల పరిష్కారానికి డాక్టర్ల పర్యవేక్షణ, ప్రతినెల ఉన్నతాధికారులు హాస్టల్ నిద్ర చేయాలని డిమాండ్‌చేసారు. అనంతరం పలు డిమాండ్లలో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టరుకు అందజేసారు. ఈ నిరసన కార్యక్రమంలో భాజపా నాయకులు గురుగణేష్, చంద్రమోహన్, రామ్మూర్తి, రవికుమార్, వేణుగోపాలాచ్చారీ, సుధాకర్, మునీంద్ర ఆచ్చారీ, షణ్ముగం, రవికుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం, జనవరి 9 ప్రభాతవార్త



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కూతేగానిపల్లిలో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈసందర్భంగా ఇంటింటా తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల్లో లబ్ధి కలిగిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఓ పథకంలో లబ్ది కలుగుతోందన్నారు. 2024లో మరలా సిఎంగా జగనన్న ఎన్నికవుతారన్నారు. కుప్పం ఎమ్మెల్యేగా తనను గెలిపించి ఆదరించాలని ప్రజలకు అన్ని వేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, మాజీ రెస్కో ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, మండల కన్వీనర్ దండపాణి, నేతలు విజయ్‌కుమార్, మురుగేష్, కార్యదర్శి రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనుల్లో నాణ్యత పాటించాలి : ఎంపిపి



చౌడేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త

నాడు-నేడు పనుల్లో నాణ్యత పాటించాలని ఎంపిపి గాజుల రామ్మూర్తి అన్నారు. స్థానిక ఉన్నతపాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. మంత్రి పెద్దిరెడ్డి రాచంద్రారెడ్డికి మంచి పేరు వచ్చేవిధంగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, ఈశ్వర్, సుధాకర్, పిడి రామచంద్రలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అన్ని రంగాల్లో వైసీపీ ప్రభుత్వం విఫలం

### - తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి

నాయుడుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం నాయుడుపేటలోని ఎసిఎస్ కల్యాణ మండపంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోడి పాలన పారదర్శకంగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో చాలా పథకాలు కేంద్రం నిధులతో నడుస్తున్నాయని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు మాల్యాద్రినాయుడు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపుపై అఖిలపక్షం భేటీ

కోట, జనవరి 9 ప్రభాతవార్త



కోట పట్టణంలో ఆక్రమణల తొలగింపుపై ఆర్డీఓ కిరణ్‌కుమార్ అధ్యక్షతన సోమవారం అఖిలపక్షం భేటీ అయ్యింది. ఈ భేటీలో వివిధ పార్టీల నుంచి నాయకులు, వ్యాపారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇతర మండలాల నుంచి సర్వేయర్లతో మరోసారి నిస్పక్షపాతంగా నిర్వహిస్తామని ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. సర్వే అనంతరం ఆక్రమణదారులకు నోటీసులు అందజేస్తామన్నారు. నోటీసులు అందుకున్న 15 రోజుల్లో స్వచ్ఛంధంగా ఆక్రమణలు తొలగించుకోవాలని సూచించారు. అప్పటికీ ఆక్రమణలు తొలగించకపోతే యంత్రాల సహాయంతో తొలగిస్తామన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవాని, ఎస్ఐ పుల్లారావు, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో వైసీపీ నాయకుల సంబరాలు



నాయుడుపేట, జనవరి 9 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన నేపథ్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, నాయకులు కిషోర్ యాదవ్, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జునరెడ్డి, చదలవాడ కుమార్, పేర్నాటి రాహుల్, పేట చంద్రారెడ్డి, అన్నమేటి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాలి

### - నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం

పెళ్లకూరు, జనవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం పెళ్లకూరు మండలం చావలి, చంబడిపాలెం గ్రామాల్లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ఊసే లేదన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందే గాని వైసీపీ చేసిందేమీ లేదన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మండల టీడీపీఅధ్యక్షుడు సంచి కృష్ణయ్య, నాయకుడు సుధీర్‌రెడ్డి, సురేష్‌నాయుడు, చంద్రయ్య, సూర్యనాయుడు, చెంబేటి రమణయ్యలు పాల్గొన్నారు.



## పాదయాత్రతో చరిత్ర సృష్టించిన జగన్

వాకాడు, జనవరి 9, ప్రభాతవార్త

పాదయాత్రలో చెప్పిన విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందజేయడంలో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే తనకంటూ ప్రత్యేక ముద్రతో చరిత్ర సృష్టించిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని వాకాడు సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వాకాడులో ఏఎంసి కార్యాలయంలోని దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర పూర్తి చేసుకుని సందర్భంగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో తండ్రికి మించిన తనయుడుగా గుర్తింపు పొందారన్నారు. పాదయాత్రలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అదనంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచులు అనిల్ కుమార్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, కిషోర్ కుమార్, నాగరాజు, విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరత్నం, నాయకులు మాజీ ఎంపిపి దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, మహేంద్ర, వాకాటి రవికుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతకు ఎమ్మెల్యే సంజీవయ్య పరామర్శ

నాయుడుపేట, జనవరి 9 ప్రభాతవార్త



నాయుడుపేట మండలం పుదూరులో అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకులు ఓసూరు అల్లెయ్యను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి ధనలక్ష్మి, నాయకులు గురుమూర్తి, అల్లెయ్య తదితరులు ఉన్నారు.

## గాంధీ కలలు సాకారం చేసిన సీఎం



వెంకటగిరి, జనవరి 9, ప్రభాతవార్త: మహాత్మాగాంధీ కలల సాకారం కోసం గ్రామ సచివాలయాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకొ చ్చారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాద యాత్ర నిర్వహించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వెంకటగిరిలోని నేదురు మల్లి నివాస గృహంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెల్లూరు రీజియన్ మాజీ ఆర్టీసీ ఛైర్మన్ చెలికం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ నేదురుమల్లి హయాంలోనే వెంకటగింరి నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లు చెప్పారు. వెంకటగిరిలోని వైసీపీలో ఉన్న వర్గ విభేదాలకు సీఎం జగన్ చెక్ పెట్టినట్లు తెలిపారు. రామ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి హరికృష్ణ, వైసీపీ నేతలు సురేష్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని, మడమ తిప్పని నేత జగన్ : ఎంపిపి

బాలాయపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:



మాట తప్పని, మడమ తిప్పని నేత సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికెల ముందు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చినట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు వివరించారు. సుదీర్ఘ పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను పూర్తి స్థాయిలో తెలుసుకుని వారిని ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంపు సొసైటీ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, సర్పంచు బాపనపల్లి వెంకటసుబ్బయ్య, నాయకులు పాల్గొన్నారు.

## దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

బాలాయపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:



ప్రభుత్వ భూములకు పట్టాలు ఇప్పిస్తానని కొందరు దళారులు మోసం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఎవరు నమ్మి మోసపోవద్దని తహసీల్దారు అజ్మతుల్లాఖాన్ తెలిపారు. సోమవారం ఆయన స్పందన కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలు స్వీకరించారు. అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టాలు ఇస్తారే తప్ప అందరికీ ఇవ్వరని చెప్పారు. స్పందన కార్యక్రమంలో సమస్యలపై వచ్చిన అర్జీలు పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## బిల్లులు ఇవ్వాలంటూ వినతి వాకాడు సర్పంచుల సంఘం

వాకాడు, జనవరి 9, ప్రభాతవార్త

సకాలంలో బిల్లులు మంజూరు చేయాలంటూ వాకాడు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డి సర్పంచులతో కలిసి ఎంపిడిఓ గోపినాధ్‌కు వినతి పత్రం అందజేసారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని సర్పంచులు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ మండలంలోని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, సిమెంట్ రోడ్లు, లే అవుట్లు, గ్రావెల్ రోడ్లు, వివిధ రకాల ప్రభుత్వ భవనాలు అసంపూర్తిగా ఉన్న భవనాలను అప్డేట్ ప్రకారం రేట్లు మంజూరు చేసినట్లయితే పూర్తి స్థాయిలో నిర్మాణం చేయగలమని తెలిపారు. ఈ ధర్నాలో సర్పంచులు అనిల్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి మధుసూధన్ రెడ్డి, నాగరాజు, కిషోర్ కుమార్, మహేంద్ర, వెంకటరత్నం, సుధాకర్ నాయుడు తదితరులు ఉన్నారు. ఎంపిడిఓ గోపినాధ్ మాట్లాడుతూ వినతి పత్రం సంబంధించిన అధికారులకు తెలియజేస్తానన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



తొట్టంబేడు, జనవరి 9 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ అన్నారు. సోమవారం మండంలోని కంచనపల్లి గ్రామంలో కుటుంబ వైద్యుడు అన్న అంశంపై కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆరోగ్య కేంద్ర హెల్త్‌సూపర్‌వైజర్ కామరాజు మాట్లాడుతూ వ్యక్తిగత మరియు పరిసరాల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ఆరోగ్యవిద్య బోధించారు. కంచనపల్లి గ్రామం మరియు హరిజనవాడలో నివసి స్తున్న ప్రజల్లో దోమల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇంటింటికి తిరుగుతూ వైద్య ఆరోగ్య సిబ్బందితో కలసి దోమలు మరియు వాటి లార్వా నిర్మూలనపై రంగుల చిత్రాలను చూపిస్తూ అవగాహన కల్పిం చారు. హరిజనవాడలో ప్రతి ఇంట కూడా వాడుకనీరు తొలగించుకోలేని పరిస్థితి దోమల వ్యాధులకు కారణం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రతి శుక్రవారం జరుగుతున్న ఫ్రైడే డ్రైడేని గ్రామంలో అందరు తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం ఇంటింటా ఫీవర్ సర్వేను నిర్వహించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆహార పానీయాలను పరిశుభ్రంగా తీసుకోవా లని కాచిచల్లార్చిన నీటినే తాగడం ఆహారాన్ని ఏపూటకాపూట చేసుకుని తినడం చేయాలని పేర్కొన్నారు. న్యుమోనియో లేని బాల్యమే సరైన బాల్యం అనే ఆరోగ్య కార్యక్రమాన్ని కంచనపల్లి మరియు హరిజన వాడలలో రెండు చోట్ల జరిపి ప్రమాదకరమైన వ్యాధి అని, ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారుల మర ణాలకు ముఖ్యకారణమని పేర్కొన్నారు. దగ్గు,జలుబు, శ్వాస ఎక్కువ సార్లు వేగంగా తీసుకోవడం, ఆసమయంలో డొక్కలు ఎగురవేయడం, గురక,అధికజ్వరం, ఆహారపానీయాలు తీసుకోలేకపోవడం, నీరసంగా, మత్తుగా ఉండడం లక్షణాలుగా ఉంటాయని వెంటనే ఆస్పత్రిలో వైద్యులను సంప్రదించాలన్నారు. న్యుమోనియో నుంచి రక్షణ పొందా లంటే తల్లిపాలు బిడ్డపుట్టిన గంటలోపు పట్టించాలని, కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేష్టమని, ఆహార పానీయాల పాత్రలపై మూతలు ఉంచడం, ఆహారం వండేటపుడు, తినేటపుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చలికాలంలో పిల్లలు ఉన్ని దుస్తులు ధరించడం, మరియు కాళ్ళకు సాక్సులు వేసుకోవడం వంటి జాగ్రత్తలు ముఖ్యమైనవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశాకార్యకర్తలు వనమ్మ, జయంతి, క్రిష్ణమ్మ పాల్గొన్నారు.

### జిఎంకె ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



పుత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త : దివంగత మాజీ ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు (జిఎంకె ట్రస్ట్) పేరిట ఆయన తనయుడు, ట్రస్ట్ అధినేత గాలి జగదీష్ సోమవారం పట్టణంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎంకె ట్రస్ట్ తరపున నగరి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇటీవల భారీ వర్షాల వల్ల నష్టపోయిన పుత్తూరు, విజయపురం కె.వి.పురం ఎస్టీ కాలనీ వాసులకు నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించినట్టు తెలిపారు. గతేడాది వినాయక చవితి సందర్భంగా పలు గ్రామాల్లో యువతకు భారీ వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. భవిష్యత్‌లో కూడా నగరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ బాధితులకు ఇతోధిక సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గాలి జగదీష్ యువసేన నాయకులు దాసరి విజయ్ చౌదరి, ఆనం సాయి, సుమన్ నాయుడు, కిరణ్ చౌదరి, రమేష్, ఒవిఆర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆరవ-2023 సిద్ధ దినోత్సవం



తిరుపతి నగరం, డిసెంబరు 9 ప్రభాతవార్త : సిద్ధ వైద్య పితామహుడు సిద్దార్ ఆగతియార్ పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని సిద్ధ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి సీసీఆర్ఎస్, ఆయుష్ మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఆరవ-2023 సిద్ధ దినోత్సవం జరిగింది. సిద్ధ క్లినికల్ రీసెర్చ్ యూనిట్ తిరుపతి ఇన్‌చార్జి డాక్టర్ కె. సామ్రాజ్, రీసెర్చ్ ఆఫీసర్(ఎస్), వైద్య సిబ్బంది, స్విమ్స్ డైరెక్టర్, వీసీ ప్రొఫెసర్ డాక్టర్ బి. వెంగమ్మను కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌లో పౌష్టికాహార వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు రోజువారీ జీవితంలో ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్ల గురించి ప్రసంగించి అవగాహన కల్పించారు. అలాగే పాఠశాలలోని 700 మంది విద్యార్థులకు పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేశారు.

### పంచాయతీ కార్మికులకు చీరల పంపిణీ



కేవీబీ పురం, జనవరి 9 ప్రభాతవార్త: కేవీబీ పురంలో పని చేసే కార్మికులకు సోమవారం సర్పంచ్ కరప్పారెడ్డి గిరిబాబు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి సందర్భంగా కేవీబీ పురం సచివాలయం వద్ద కార్మికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి కానుకలు అందజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

### తారకరాముడి పిలుపే ప్రభంజనం



శ్రీకాళహస్తి, జనవరి 9 ప్రభాతవార్త : శ్రామికుడి చెమటలోంచి, కార్మికుడి కరిగతిన కండలోంచి, రైతు కూలీల రక్తంలోనుంచి, నిరుపేదలక కన్నీటి, కష్టజీవుల కంటిమంట ల్లోంచి, అన్నర్తుల ఆక్రందనల్లోంచి పుట్టిన తెలుగుదేశం అని ప్రకటించి బడుగు, బలహీన వర్గాల సాధికారతే ధ్యేయంగా 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ ఎన్టీఆర్ 'తెలుగుదేశం పిలుస్తోంది..రా! కదలిరా! అని ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని ఓమలుపు తిప్పిందని నందమూరి తారక రామారావు సంఘం నాయకులు డాక్టర్ యం.ఉమేష్‌రావు,షేక్‌జిలానీలు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ అధికారం చేపట్టి 40సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నందమూరి అభిమానులు మరియు తెలుగుదేశంపార్టీ నాయకులు స్థానిక ఆర్టీసి బస్టాండు కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులుఅర్పించారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళుగా భావించి శంఖారావం పూరించి అన్నార్తులకు అండగా నిలబడాలని, నాటి కాంగ్రెస్ పెత్తందారీ ఆధిపత్యాన్ని దిక్కరించి తెలుగునేలపై డిల్లీ పెద్దల అజమాయిషీని పాతాళానికి తొక్కేసిన మహామనిషి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ దశరధాచారి, రెడ్డివారిగురవారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మిన్నల్‌రవి, మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, రావిళ్ళమునిరాజనాయుడు, షేక్‌ఖాదర్‌భాషా, కాసరం రమేష్, డివినారాయణ, షాకిరాలీ, మునిరాజయాదవ్, వెంకటేష్‌చౌదరి, కిషోర్, ప్రకాష్ నాయుడు, డిల్లీబాబు, ప్రసాద్‌నాయుడు, పోలూరుశ్రీనివాసులురెడ్డి, ఎంఎస్‌రెడ్డి, బీమాలభాస్కర్, ధనంజయులునాయుడు, చాంద్‌బాషా, గోవిందు, వెంకటేశ్వర్లు, షఫి, యాదగిరి, ప్రతాప్, మణి, సునీల్, రామకృష్ణ, మురళీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏ నిరుపేద కుటుంబంలో అయినా చదువు కునే ఆసక్తి ఉండి ఆర్థిక వెసులు బాటు లేని వారు శాసనసభ్యుని ఆశ్రయించి తమ లక్ష్యాన్ని వివ రిస్తే 'నేనున్నానని ' ఆదు కుంటున్నారు. సుమారు 300 మంది నిరుపేద విద్యార్థులకు విద్యాదానం చేస్తున్న నాయ కుడు మధుసూధనరెడ్డి. శ్రీకాళహస్తి పట్టణంలోని 35వ వార్డు ఎంఎం పుత్తూరు నివాసముంటున్న సాయిలీలా నెల్లూరు పద్మావతి నర్సింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతోంది. అయితే కళాశాల ఫీజులు చెల్లించటానికి ఆర్థిక స్థోమత లేకపోవటంతో ఆ విద్యార్థి తన బాధను శాసనసభ్యునికి వివరించారు. స్పందించిన ఆయన వెంటనే చదువుకునే శ్రద్ధ ఉన్న విద్యార్థికి సోమవారం రూ.40వేల ఆర్థిక సహాయం అందించారు. మొత్తాన్ని సాయిలీల తండ్రి వసంతరావు గౌడ్‌కు రూ.40వేల అందించారు.

**300 మంది విద్యార్థులకు చదువు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చదువుకొనుటకు శ్రద్ధ ఉండి ఆర్థిక స్థోమత లేకుండా ఉన్న వారికి ఆర్థిక చేయూత ఇస్తున్నారు.ఈ నేపధ్యంలో తాను ఉన్నత చదువు చదువుకోలేదని, తనకు ఆంగ్ల భాష రాదు కాబట్టి తన నియోజకవర్గంలో పేద వారు కార్పొరేట్ చదువులతో రాణించాలనే లక్ష్యంతో చేయూత నిస్తున్నారు.ఈ నేపధ్యంలో తన సొంత సొత్తులు తో 300 మంది విద్యార్థులకు చదువు చెప్పిస్తున్నారు. అంతేకాక పలువురు డాక్టర్లకు కార్పొరేట్ కళాశాలలో సీట్లు ఇప్పిస్తున్నారు. ఇక ఉచితంగా పలువురికి ఆదుకుంటున్నారు.ఇక విద్యార్థికి సీటు వచ్చి వెళ్ళటానికి ఆర్థికస్తోమత లేదని వాపోగా ఆ విద్యార్థికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు.ఇలా తనకు చదువుకొను అవకాశం లేదు కాబట్టి అన్ని దానాల కన్నా విద్యాదానం శాశ్వతమని భావించి ఆర్థిక చేయూత ఇస్తున్నారు.సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ శెట్టిపల్లి సురేష్, తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ సిరాజ్‌బాషా, దేవస్థానం బోర్డు సభ్యుడు బుల్లెట్ శ్యామ్,ఫజల్,వాసులు పాల్గొన్నారు.

### దేవస్థానం డిఇఇకి ఇఇగా పదోన్నతి



శ్రీకాళహస్తి, జనవరి 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేస్తున్న డిఇఇ మురళీధర్‌రెడ్డికి ఇఇగా పదోన్నతి కల్పించారు. సోమవారం మురళీధర్‌రెడ్డి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆశీర్వచనాలతో బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తీశ్వరాల యానికి సంబంధించి చక్కటి అవగాహన ఉన్న మురళీధర్‌రెడ్డి ఎఇఇ నుంచి ఇక్కడ పని చేస్తున్నారు. 1990 హైదరాబాదులోని దేవాదాయశాఖలో విధుల్లో చేరిన మురళీధర్‌రెడ్డి 1999లో ఇక్కడి ఆలయానికి డ్రాఫ్ట్ మెన్‌గా వచ్చారు. అప్పటి నుంచి ఆలయానికి సంబందించిన కట్టడాల్లోనూ, ఉత్సవాల నిర్వహణలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారు. 2007లో ఆయన ఎఇఇగా పదోన్నతి పొందారు. ఇక్కడే2017లో డిఇఇగా పదోన్నతి పొందారు. తరువాత ప్రస్తుతం ఇఇగా పదోన్నతి పొందారు. మూడు సంవత్సరాల్లోనే ఆయనకు పదోన్నతి రావాల్సి ఉంది.కానీ ఎందుకో జాప్యం జరిగింది. ఇక్కడ ఇన్‌చార్జిగా పని చేస్తున్న గంగయ్య కడప తమప్యారెంట్ సంస్థకు వెళ్ళారు. ఇఇగా మురళీధర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పలువురు అభినందించారు.

### మృతదేహాలకు నివాళులర్పించిన గాలి భానుప్రకాష్



నగరి, జనవరి 9 ప్రభాతవార్త: నగరి మండలంలోని నాగరాజుకుప్పంకు చెందిన శివమేస్త్రీ సోమవారం మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పరామర్శించి మృత దేహానికి నివాళులర్పించారు. అలాగే నగరి రూరల్ మండలం దేసూరు అగరం దళితవాడలో మృతి చెందిన మునస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### గొల్లపల్లి జడ్పీ హైస్కూలు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

పుత్తూరురూరల్, జనవరి 9 ప్రభాతవార్త: పుత్తూరు మండలం గొల్లపల్లి జడ్పీ హైస్కూలులో 1994-1999 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం కలిసారు. అంజేరమ్మ కనుమ ఫంక్షన్ హాలులో సుమారు వంది మంది కుటుంబ సభ్యులతో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులు 24 సంవత్సరాల తరువాత అందరూ కలిసినందుకు తమ ఆనందాన్ని వ్యక్తపరచారు. పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అప్పటి గురువులను నెమరు వేసుకున్నారు.

### రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు 8 మంది విద్యార్థులు ఎంపిక

వడమాలపేట, జనవరి 9 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు వడమాలపేట బాలుర పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ చంద్రశేఖర్‌రాజు తెలిపారు. ఆదివారం తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా అండర్ 17 రెజ్లింగ్ జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. వడమాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫ్రీ స్టైల్ విభాగంలో మన్సూర్ ఆలం(9వ తరగతి) 60 కిలోల, చరణ్‌కుమార్(10వ తరగతి) 65 కేజీలు, ఉదయ్‌కుమార్(10వ తరగతి) 71 కేజీలు, మనోజ్(10వ తరగతి) 80 కిలోలు ఎంపికయ్యారు. గ్రీకో రోమన్ విభాగంలో జయసూర్య(9వ తరగతి) 45 కిలోలు, యూనస్(9వ తరగతి) 55 కిలోలు, జయకుమార్(10వ తరగతి) 60 కిలోలు, దర్శన్(10వ తరగతి) 71 కిలోల విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు జనవరి 12,13 తేదీల్లో అనంతపురం జిల్లా దిమ్మగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

### ఘనంగా వీడ్కోలు సన్మాన సభ



తిరుపతి (విద్య), జనవరి 9, ప్రభాతవార్త : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం సావేరి అతిది గృహంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జమునకి ఫార్మర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డిఎం మమతాకి ఘనంగా వీడ్కోలు సభ ఎస్‌పిఎంవివి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సారా సరోజినీ, జమునని మమతాని కొనియాడుతూ ఇద్దరు చాలా కష్టజీవులని వారి ఆధ్వర్యంలో యూనివర్సిటీకి ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. ఈ సన్మాన సభలో యూనివర్సిటీ ప్రొఫెసర్స్ వీరు ఇరువురి తోటి కలిసి ప్రయాణం చేసిన గత స్మృతులను, అనుభవాలను కొనియాడారు. వీరిరువురు యూనివర్సిటీ న్యాక్ ఏ ప్లస్ సాధించటంలో చాలా కష్టపడి యూనివర్సిటీని ముందుకు తీసుకెళ్లారు. తర్వాత ప్రొఫెసర్ డిఎం మమతాని టీచర్స్ అసోసియేషన్ వారు సన్మానించారు. తర్వాత వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దువ్వూరి జమునను టీచర్స్ అసోసియేషన్, వివిధ ప్యాకల్టీ సభ్యులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందనలు తెలిపారు.

### రీసెర్చ్ సంస్థతో అవగాహన ఒప్పందం



తిరుపతి (విద్య), జనవరి 9 ప్రభాతవార్త : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్, రీసెర్చ్ సంస్థతో కలిసి ఆరోగ్య సంబంధిత సామాజిక కార్యకలాపాలు, పరిశోధన చేయడానికి అవగాహన ఒప్పంద పత్రం పై ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి దువ్వూరు జమున, రిజిస్ట్రార్ ఎన్. రజిని స్వీకార్ సంస్థ మెడికల్ సూపరింటెండెంట్ మేజర్ డా. శివకుమార్ హీరేమత్ ఆమోదం తెలుపుతూ సంతకం చేసారు. ఆమోద పత్రంలో తెలిపిన ప్రకారం ఎస్‌పిఎంవివి విద్యార్థినులకు ఇంటర్న్‌షిప్, వర్సింగ్ విద్యార్థినులకు క్లినికల్ ట్రెనింగ్ అందించడం జరుగుతుందన్నారు.

### అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి లలిత వితరణ



చంద్రగిరి, జనవరి 9 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామ దేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయ పునర్నిర్మాణానికి లంకెళ్ళ లలిత శ్రీరాములు దంపతులు తమ వంతు వితరణ చేసినట్లు ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం దంపతులు అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయ ఛైర్మన్‌కు రూ.1,01,016/-లు ఆలయ పునర్నిర్మాణ పనులకు వినియోగించాలని కోరుతూ అందజేశారు. ఈ సందర్భంగా దాత దంపతులకు ఆలయ ఛైర్మన్‌తో పాటు ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

### అనిల్ స్వామి మృతి పట్ల పులివర్తి నాని విచారం



చంద్రగిరి, జనవరి 9 ప్రభాతవార్త: అనిల్ స్వామి మృతి పట్ల టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శ్రీ ఉగ్ర ప్రత్యంగిరాదేవతా పీఠం వ్యవస్థాపకులు, శ్రీ మూల స్థాన ఎల్లమ్మ ఆలయ పూజారి సూరి స్వామి కుటుంబంలో తీవ్ర విచారం నెలకొన్నది. అమ్మవారి పూజా కైంకర్యాలలో తనకు చేదోడుగా వుంటూ తండ్రికి సేవలందిస్తున్న అనిల్ స్వామి రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం చెన్నైకి తరలించారు. వైద్య చికిత్సలు పొందుతూ తుదిశ్వాస విడిచారు. దీంతో సోమవారం ఆయన మృతదేహానికి చంద్రగిరికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో పులివర్తి నాని ఇక్కడికి చేరుకుని అనిల్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుబూతిని, విచారాన్ని వ్యక్తపరిచారు. అమ్మవారి ఆలయాలలో భక్తులను ఆశీర్వదించే అనిల్ స్వామి రోడ్డు ప్రమాదంలో అశువులుబాశారని తెలుసుకున్న భక్తులు, ప్రజలు పెద్దఎత్తున ఇక్కడికి చేరుకుని నివాళులర్పించారు.

### రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం.

**టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని**



రామచంద్రాపురం, జనవరి 9 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ది చేయడం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని టిడిపి నియోజవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని అన్నారు. సోమవారం మోటావారికండ్రిగ, పరమాల, మిట్ట కండ్రిగ గ్రామాలలో "ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఆయన కుప్పం బాదూరులో సీతారామయ్య కుటుంబాన్ని, రామానాయుడు కండ్రిగలో నాదేళ్ళ చంద్రబాబు నాయుడ కుటుంబాన్ని, టిటి కండ్రిగలో హర్ష కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కృష్ణగిరి కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన వెంకటేష్ భార్య లతను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు చినబాబు, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, నాయకులు జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, దినేష్, సురేంద్ర నాయుడు, చంద్రారెడ్డి, మహేష్ నాయుడు, రాజమాణిక్యం నాయుడు పాల్గొన్నారు.

### తిరుపతి జిల్లా ఐఎఫ్‌టియు నూతన కమిటీ ఎన్నిక

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 9 ప్రభాతవార్త: ఐఎఫ్‌టియు తిరుపతి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి రాయపనేని హరికృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుడ్లూరు భారతి,కొత్తపల్లి సుబ్రహ్మణ్యం,ఉపాధ్యక్షురాలుగా జె.గంగావతి, సహాయ కార్యదర్శిగా సుభాషిణి, కోశాధికారిగా కె.విజయ్‌కుమార్,అలాగే కమిటీ సభ్యులుగా పి.రాజగోపాల్, జి.రేఖ, పి.శోభ, ఎస్.కవిత, ఆర్.సుబ్రహ్మణ్యం,పి.లక్ష్మికళ, ఎస్.ముబీనా,కె.నాగరత్నంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని హరికృష్ణ వివరించారు.

### ప్రజల జీవితాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటం:విజయకుమార్



శ్రీకాళహస్తి, జనవరి 9 ప్రభాతవార్త : నేటి వైకాపా ప్రభుత్వంలో సామాన్య మానవుడు జీవనం సాగించలేని పరిస్థితి నెలకొందని, మార్కెట్‌లో సామాన్యులు జీవనం సాగించే పరిస్థితి లేదని పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని పట్టణంలోని 33వ వార్డులో ఇన్‌ఛార్జి ఆర్ముగం, వెంకట రమణ, మేస్త్రిహరి, కుమార్, అరుణమ్మ, చంద్ర, ఖాదర్‌బాషా, ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలతో మమేకమై గత ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులు, విద్యుత్ బిల్లులు, ఇసుక, ఇంటి పన్నులు ఎలా ఉన్నాయి ఈ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువులు, విద్యుత్ బిల్లులు, ఇసుక, ఇంటిపన్నులు, మహిళలకు భద్రత, మూడు రాజధానులు కావాలా, ఒక్క రాజధాని కావాలా తదితర విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వార్డు ప్రజలు వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా నష్టపోయామని చివరికి అర్హత ఉన్న పెన్షన్లు, రేషన్‌కార్డులు కూడా తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రెడ్డివారిగురవారెడ్డి, దశరధాచారి, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉమేష్‌రావు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి), మాజీ మున్సిపల్ ఛైర్మన్ మిన్నల్‌రవి, కన్నావరంహరిబాబు, ఊహ, జయశ్రీ, సునిమా, పార్టీ నాయకులు సుబ్బయ్య, గోపి, ప్రతాప్, జిలానీభాష, ప్రసాద్‌రావు, మునిరాజయాదవ్, ప్రతాప్, దిలీప్‌కుమార్, కోబాకలక్ష్మణ్, మురళీ, దొరబాబు, సాయి, కాసరం రమేష్, కిషోర్, గౌతంరెడ్డి, యాదగిరి, మణి, శివ, సురేష్‌నాయుడు, శ్రీలక్ష్మి, మునికృష్ణ,డివి.నారాయణ, భాస్కర్‌గౌడ్, ఖాదర్‌బాష, హేమంత్, సూరి, సుబ్రమణ్యం, కృష్ణమనాయుడు, మహ్మద్‌రఫి, సునీల్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు 33వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### చెరువులు మరమ్మతులు..గ్రామాల అభివృద్ధి ఘనత తెదేపాదే



తొట్టంబేడు, జనవరి 9 ప్రభాతవార్త : చెరువులు మరమ్మతులు చేసి అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత ఒక్క తెలుగుదేశంపార్టీకే చెందుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గాలి మురళీ నాయుడు అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని మండలంలోని కంచనపల్లి పంచాయతీలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పంచాయతీ ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామానికి పంచాయతీ భవనం, మరియు వాటర్ ట్యాంకు చెరువులు మరమ్మత్తులు, కలుజులు, నిర్మాణం, సిసిరోడ్లు తదితర అభివృద్ధి పనులన్నీ తెలుగుదేశంహయాంలోనే జరిగాయన్నారు. అయితే ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని సబ్సిడీలో ఏఒక్క వ్యవసాయ పరికరాలు కూడా అందించలేకపోతుండడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. నేడు సామాన్య మానవుడు జీవనం సాగించే పరిస్థితుల్లో లేరన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వైకాపా ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గర వచ్చాయని రాబోవు ఎన్నికల్లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడును, బొజ్జలసుధీర్‌రెడ్డిని ఎంఎల్‌గా గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఇంటింటా తిరిగి నేటి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షులు మోహన్, ఎస్టీ సెల్ నాయకులు గిరిబాబు, ఎస్సీ సెల్‌గురవయ్య, వెంకటేష్, రాఘవయ్య, వీరాస్వామి, బాబు ప్రసాద్, జంగయ్య, గోపి, సుబ్రమణ్యం, శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

### వైసిపి ఓటమి - టిడిపి గెలుపు ఖాయం : గాలి భానుప్రకాష్

విజయపురం, జనవరి 9 ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఓటమి పాలై, తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ తెలిపారు. సోమవారం విజయపురం మండలంలోని జగన్నాధపురం, క్షూరికాపురం పంచాయతీల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులకు జీతాలు లేవని, ప్రతి గడప, గడపకు లక్షల రూపాయల అప్పులే మిగిలాయని పేర్కొన్నారు. సంక్షేమం పేరిట ప్రజలకు పది రూపాయలు ఇచ్చి, పన్నుల రూపేణా వంద రూపాయలు లాక్కుంటున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు టిడిపి అమలు చేసిన చంద్రన్న బీమా పథకాన్ని రద్దు చేసి పేద కుటుంబాలను ముఖ్యమంత్రి రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కార్పొరేషన్లకు చెందిన నిధులను దారి మళ్లించి ఆ వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. జిఒ నెంబరు 1 జారీ చేసి ప్రజల, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని, దీని వల్ల ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు జరగాలంటే సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలని నినాదం ఇస్తూ ఆ మేరకు తెలుగుదేశం పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రమణ్యంరాజు, జిల్లా పంచాయతీరాజ్ సంఘం అధ్యక్షుడు ధనంజయ్ యాదవ్, నాయకులు విష్ణువర్ధన్‌రాజు, గుణభూషణమ్మ, చెంచయ్య, గాలి మురళీనాయుడు, గజేంద్రనాయుడు, శివలింగం, మురళి, పరంధామనాయుడు, కపిల్, శరత్, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి రూరల్‌కు సిఐగా అజయ్‌కుమార్



శ్రీకాళహస్తిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి రూరల్‌కు కొత్త సిఐను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఈ నేపధ్యంలో కొత్తగా నియమించిన అజయ్‌కుమార్ సోమవారం సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఉదయం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కలసి ఆశీర్వచనాలు తీసుకున్నారు.తరువాత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆయన సుమూహూర్తంలో బాధ్యతలు స్వీకరించారు. అజయ్ కుమార్ అనంతపురం పిటిసి నుంచి ఇక్కడకు నియమితులయ్యారు. ఆయన గతంలో తిరుపతి వెస్ట్ పోలీసు స్టేషన్ ఎస్ఐగా పని చేసారు. రాయదుర్గం సిఐగా పని చేసిన ఆయనను పిటిసికి బదిలి చేసారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి సిఐగా బదిలి అయ్యారు. శ్రీకాళహస్తి రూరల్ సిఐగా ఉన్న కృష్ణమోహన్ తిరుపతి ఎస్‌పి కార్యాలయానికి రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అజయ్‌కుమార్‌కు పోలీసులు అభినందించారు.

### ధరల పెంపు...కొత్త పన్నుల వడ్డింపులేనా అభివృద్ధి



శ్రీకాళహస్తిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త : ఏర్పేడు మండలం కొత్త వీరాపురంలో సోమవారం ఇదేం ఖర్మ కార్యక్రమాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి సారధ్యంలో నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు ఏర్పేడు మండలంలోని అంజిమేడు లో నిర్వహించిన కార్యక్రమాల్లో నియోజక వర్గంలో అధికార పార్టీ అగడాలను ఎండ గడుతూ ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసారు. ఏర్పేడు మండలంలో విమానాశ్రయం ఈ నాటిది కాదని ఇక్కడ విద్యాసంస్థలు, కంపెనీలు తెలుగుదేశం హాయాంలోనే వచ్చాయని ఇదేదో వారి గొప్పగా చెప్పుకోటం జనం గమనించాలని వివరిస్తున్నారు. మూడున్నర ఏళ్ళలో అధికార పార్టీ ప్రతినిధులు ఎలా అభివృద్ధి చెందారో? స్వర్ణముఖి నదిని ఎలా దోచుకున్నారో ఒక సారి జనం గమనించాలన్నారు.ఈ కార్యక్రమాల్లో గురువారెడ్డితో పాటు మాజీ ఎపి సీడ్స్ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి,పార్టీ నాయకులు మునిరామిరెడ్డి, రవి,దొరస్వామి, వెంకటయ్య, శ్రీనివాసులు, రవికుమార్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,హంస, మురుగన్,రాఘవులుయాదవ్, గుణా యాదవ్, సుబ్రమణ్యం, భాస్కర్, గిరి, గురుమూర్తిలు వెంటరాగా కార్యక్రమాలు నిర్వహించారు.

# సమగ్రాభివృద్ధికి కంకణం

**- చిత్తూరు అభివృద్ధికి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు**
**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముదలు**

చిత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త: చిత్తూరు నగర సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని ముందడుగు వేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముదలు పిలుపునిచ్చారు. అలాగే చిత్తూరు నగర అభివృద్ధి కోసం అదనపు నిధులు మంజూరుకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలను కలిసి ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. మేయర్ అముద అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశభవనంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేయర్ అముద మాట్లాడుతూ నగర పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టాల్సివుందని ఇందుకోసం కార్పొరేటర్లు ప్రాధాన్యతా క్రమంలో పనులను ప్రతిపాదించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో అత్యవసర పనులు చేపట్టి పూర్తి చేయాల్సివుండటంతో ఒక్కొక్క డివిజన్ పరిధి నుండి 5 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా అభివృద్ధి పనులను కార్పొరేటర్లు ప్రతిపాదించాలన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగర పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి అదనపు నిధులు మంజూరు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలను కోరినట్లు తెలిపారు. వార్డు సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన డివిజన్లలో స్థానిక అవసరాలను గుర్తించి ప్రతిపాదించిన 20 లక్షల రూపాయల పనులను సత్వరం చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో కమీషనర్ డాక్టర్ జె.అరుణ కౌన్సిల్ సభ్యులకు ఇటీవల నగర పరిధిలో పూర్తి చేసిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నగర పరిధిలో కూడళ్ళ సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, గంగినేని చెరువు పార్కులో ఓపెన్ జిమ్, జగనన్న హరిత నగరాల పనులు, స్మార్ట్ సిటీ, క్లీన్ ఆంధ్రప్రదేశ్ తదితర కార్యక్రమాలపై కమీషనర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.



కౌన్సిల్ తీర్మానాలు:
మున్సిపల్ క్వార్టర్స్‌లో ప్రస్తుతం నివాసం వుంటున్న ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల నివాసాలు స్వాధీనం చేయాలనే అభ్యర్థన మేరకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రభుత్వం వారి అనుమతి కోసం సిఫార్సు చేయడానికి కౌన్సిల్ ఆమోదించింది. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి స్వచ్ఛమైన గాలి కార్యక్రమంలో భాగంగా జిల్లా కమిటీ ద్వారా ఆమోదించబడిన 2021-22, 2022-23 సంవత్సరానికి మంజూరు చేయబడిన నిధులను ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదించింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మెజార్టీ కార్పొరేటర్ల ఫిర్యాదు మేరకు నగర పాలక సంస్థలో సీనియర్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జె.కుమార్‌ను ప్రభుత్వానికి సరెండర్ చూస్తూ తీర్మానం.

## నిష్పక్ష వార్తలు.... ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక : ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి, జనవరి 9 ప్రభాతవార్త : నిష్పక్షవార్తలతో ప్రజా సమస్యలను ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించే వేదికగా వార్త జాతీయ దిన పత్రిక పని చేస్తుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. 'వార్త' దిన పత్రిక 2023 సంవత్సరపు క్యాలండర్‌ను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధరెడ్డి ఆవిష్కరించారు. వైయస్ఆర్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు,నాయకుల మధ్య శాసనసభ్యుడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి నిర్మోహమాటంగా ఆవిష్కరించటంలో తనదైన శైలిలో పని చేస్తుందన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంలో వారధిగా పని చేస్తున్న వార్త దినపత్రికలో అనుభవజ్ఞులైన విలేకరులు పని చేస్తున్నారని వారిని అభినందించారు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యునితో పాటు పట్టణ వైకాపా అధ్యక్షుడు పగడాల రాజు, మైనారిటి నాయకుడు గోరా, హంసమనోహర్,వాసుదేవరెడ్డి,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనులు పూర్తి చేసి ఫిర్యాదుదారులకు తెలియజేయాలి

**మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ**



తిరుపతి కార్పొరేషన్, జనవరి 9 ప్రభాతవార్త : తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమస్యలపై ప్రజల నుండి వచ్చే పిర్యాదులను పరిశీలించి, తగు చర్యలు తీసుకుని పూర్తి చేసిన పనుల వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డా. శిరీష, కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు, అదే విధంగా జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత సచివాలయ సిబ్బందికి పరిశీలించమని మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ తెలిపారు. అదే విధంగా ప్రతి ఒక్క సచివాలయంలో ప్రతి సోమవారం ఉదయం పది నుండి పన్నెండు గంటల వరకు అడ్మిన్ ఆధ్వర్యంలో సెక్రటరీలు అందరూ అందుబాటులో ఉండాలని కమిషనర్ అనుపమ అంజలి ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్‌కు 11 ఫిర్యాదులు, స్పందన కార్యక్రమంకు వచ్చిన 14 పిర్యాదులను మేయర్ డా. శిరీష, కమిషనర్ అనుపమ అంజలి పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసారు. ఇస్కాన్ టెంపుల్ నుండి కపిలతీర్థం రోడ్డు వరకు హోటల్స్ ఎగ్జాయిట్ ప్యాన్ల వలన కారం కళ్ళల్లో పడుతున్నదని, చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో కల్వర్ట్ కుంగిపోయిందని, నారాయణపురంలో రోడ్లు పాడైపోయాయి. కొత్తవి వేయమని, మున్సిపల్ హెల్త్ సెంటర్‌లో సరిగా చూడడం లేదని, హోటల్ బ్లిస్ పక్కన పెద్ద కాలువ కుంగిపోయిందని తదితర ఫిర్యాదులపై తమ సిబ్బంది పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని మేయర్ డా. శిరీష, కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, రెవెన్యూ అధికారులు లోకేష్ వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డా. హరికృష్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ షణ్ముగం, మేనేజర్ చిట్టిబాబు, మెప్మా వెంకటరమణ, శానిటరి సూపర్‌వైజర్ సుమతీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత వెంటనే పరిష్కారం : జిల్లా ఎస్పి

తిరుపతి క్రైం, జనవరి 9 ప్రభాతవార్త : స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత త్వరితగతిన పరిష్కారమని తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి నిర్వహించి ప్రజల నుండి పిర్యాదులు స్వీరించారు. ఎస్పి ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి కేసు విషయాలను కుశలంగా అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పి కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు ఎల్అండ్ఓ అడ్మిన్ కులశేఖర్, విమలా కుమారి, క్రైం వారు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలకు విశేష స్పందన : ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి రూరల్,జనవరి 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజక వర్గంలో జగనన్న సంక్షేమ పథకాలకు జనం నుంచి విశేష స్పందన వస్తుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఏర్పేడు మండలం వికృతమాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇంకేం కోరుకుంటు న్నారని ప్రశ్నిస్తున్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అర్హత ఉండి ఏ ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందలేదంటే అధికారులను ఇంటికి పంపుతామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. సోమవారం ఏర్పేడు మండలంలోని వికృతమాల గ్రామంలో విస్తృతంగాపర్యటించారు. రాష్ట్రంలో జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. ఆయన ఏర్పేడు మండలంలోని వికృతమాల సచివాలయ పరిధిలోని మునగల పాళెం,అరుంధతి వాడ, కుమ్మర కండ్రిల్లో లో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం ప్రకటించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గం లోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఆయనకు వైకాపా మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి సారధ్యంలో మాజీ సింగిల్‌విండో చైర్మెన్ మోహన్‌నాయుడు, బాబునాయుడు, మురళీరెడ్డి, శేఖర్‌రెడ్డి, మునిశేఖర్‌రెడ్డి సుధాకర్‌యాదవ్,శంకర్ యాదవ్, గంగాదరం, శివయ్య, చంద్ర, వీరయ్య, శ్రావణ్,చక్రవర్తి ఎంపిడిఓ,మండల సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు. ఇంటింటి వద్ద మహిళలు హారతులిస్తూ స్వాగతం పలికారు. ప్రజలు పూల వర్షంతో ముంచెత్తారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని దీర్ఘకాలం తెలుగుదేశం పార్టీ ఒకే కుటుంబం పరిపాలించింది. ఏర్పేడ మండలం అభివృద్ధిగురించి పట్టించుకున్నారా? అని ప్రశిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలో వేలాది మందికి పక్కాగృహాలు, సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కోసం పరిశ్రమలు, విద్యాసంస్థలు, విమానాశ్రయం అభివృద్ధి,కేంద్ర విద్యాసంస్థలు వచ్చాయ న్నారు. పరిశ్రమల స్థాపనతో మండలంలోని వేలాది మంది నిరోద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించారని జనానికి వివరిస్తున్నారు.వికృతమాల సమీపంలో విమానాశ్రయం వద్ద ఏర్పాటు చేసిన డిక్సన్ పరిశ్రమతో నేడు ఎందరు నిరుద్యోగులు జీవనోపాధి కల్గి ఉన్నారని ప్రశ్నించారు. మీ సమస్యలుంటే నా దృష్టికి తీసుకురమ్మని ఎంఎల్ఏ పిలుపు నిస్తూ తన మొబైల్ నెంబర్‌ను అందిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి మాయ గాళ్ళు వస్తారు. మభ్యపెడతారు. ఎన్నికలు ముగిసిన తరువాత హైదరాబాదుకు బయలుదేరుతారు. ఎప్పుడూ మీకుఅందుబాటులో ఉంటే నాయకుడు కావాలా? చుట్టపుచూపుగా వచ్చే నాయకులు కావాలో తెల్చుకోవాల్సిన ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని చైతన్య పరుస్తున్నారు.

## మృత్యుంజయస్వామికి ప్రత్యేకాభిషేకాలు

శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.

వార్తా ప్రభావం

## జగనన్న లే అవుట్‌ని పరిశీలించిన అధికారులు



రేణిగుంట, జనవరి 9 ప్రభాతవార్త: రేణిగుంట మండలం జీ పాళెం పంచాయతీ కుర్ర కాలువ జగనన్న కాలనీ లే అవుట్‌లో ఇంటి నిర్మాణ పనులను, రోడ్ల పరిస్థితులను ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరత్నమ్మ, హౌసింగ్ డీఈ శేషగిరి, ఏఈ శ్రీరాములు సోమవారం పరిశీలించారు. జగనన్న ఇల్లుకు శాపం, రోడ్డు సౌకర్యం లేక నత్తనడకన ఇళ్ళ నిర్మాణం అనే శీర్షికతో ఆదివారం వార్త దినపత్రికలో వచ్చిన కతనానికి పీడీ శ్రీనివాసప్రసాద్ తక్షణం స్పందించారు. హౌసింగ్ అధికారులను అక్కడ స్థితిగతులను పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. హౌసింగ్ డీఈ శేషగిరి, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరత్నమ్మ, హౌసింగ్ ఏఈ శ్రీరాములు జగనన్న లే అవుట్ చేరుకుని స్థితిగతులను పరిశీలించారు. పరిస్థితులను ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డికి వివరించడంతో వెంటనే ఆయన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి తెలియజేసి రోడ్ల నిర్మాణం కోసం మండల గ్రాంట్లు నుంచి నిధులు మంజూరుచేస్తామని తెలిపినట్లు అధికారులు అన్నారు.

## రాష్ట్రంలో.... జగన్ సైకో పాలనను సాగనంపాలి

**ఇదేమి ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఈశ్వరరెడ్డి**

తిరుపతిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై తిరుపతిరూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏ.ఈశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు, చంద్రగిరి టిడిపి ఇన్‌చార్జి పులివర్తి నాని ఆదేశాల మేరకు సోమవారం వేదాంతపురంలో పార్టీ శ్రేణులతో కలిసి 'ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చాక చీకటి జీవోలు వ్యక్తిగతదూషలు, దాడులు ఎక్కువైనాయని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో అవినీతి హెచ్చుమీరాయని, భూఆక్రమణలు, కబ్జాలు ఎక్కువైనాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగాయని, సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవన శైలి కష్టతరమైందన్నారు. వైకాపా ప్రభుత్వ హయంలో గంజాయి, డ్రగ్స్ మత్తుపదార్థాలతో యువత పెడద్రోవపడుతున్నారని తెలిపారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే తిరిగి టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణమూర్తిరెడ్డి, లక్ష్మీప్రసాద్ యాదవ్,మునిశేఖర్, కుమారస్వామి, నరసింహులు, పరంధామయ్య, డిల్లీబాబు, వెంకటరమణ, సుబ్రమణ్యం, మునిశేఖర్, మునికృష్ణారెడ్డి, టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే జగనన్న తపన : ఎమ్మెల్యే



రేణిగుంట, జనవరి 9 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమం కోసం జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమ పడుతూన్నరని ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్‌రెడ్డి అన్నారు. ఏర్పేడు మండలం వికృత మాల సచివాలయ పరిధిలోని మూల కండ్రిగ, మునగలపాళెం గ్రామం, గ్రామ కాలనీలు, కుమ్మరి కండ్రిగ గ్రామాల్లో సోమవారం గడప గడపకు ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగారు. ఆయనకు ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి ఆహ్వానించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో మమే కమై విద్యాబోధన తదితర అంశాలపై చాలా సేపు వారితో గడిపారు. గడప గడపకు తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. భూగర్భజల సంరక్షణ కోసం అశువులు బాసిన అమరవీరుల స్మారక స్తూపం వద్ద కొబ్బరికాయ కొట్టి పూల మాలలు వేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా జగన్మోహన్‌రెడ్డి ప్రభంజనాన్ని అడ్డుకోలేరన్నారు. గడప గడపకు తిరిగినవారిలో మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ మోహన్ నాయుడు, స్థానిక వైకాపా నేతలు బాబునాయుడు, మురళీరెడ్డి, శేఖర్‌రెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, శంకర్ యాదవ్, గంగాధరం, శివయ్య, చంద్ర, వీరయ్య, శ్రావణ్, మండల అధికారులు, పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## నిర్ధేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు

**- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్**

చిత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త: ఇళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఉగాది నాటికి 25 వేల ఇళ్ళ నిర్మాణాల లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందని, వీటిని వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ హౌసింగ్ పిడి పద్మనాభంతో కలిసి సోమవారం ఇళ్ళ నిర్మాణాలపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జెసి మాట్లాడుతూ లేఅవుట్లలో మౌళిక సదుపాయాలు ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు ఎవైనా పెండింగ్‌లో వుంటే ఆ పనులను సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. వారం వారం నిర్ధేశించుకొన్న లక్ష్యాలు చేరుకొనేలా ప్రణాళికలు సిద్ధం చేసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్థాయి నుండి ఇంజనీరింగ్ అధికారుల వరకు అందరు కలసికట్టుగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఐదు లక్షల గృహ లక్ష్యాలను మన జిల్లా ఇప్పటికే నిర్ణయించుకోవడం జరిగిందని ఈ లక్ష్యంను పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## విఆర్ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుకు అభినందనలు

చంద్రగిరి, జనవరి 9 ప్రభాతవార్త: విఆర్ఓల సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన చంద్రగిరి విఆర్ఓ రామానుజపల్లి నాగరాజుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం మాజీ ఎంపిటిసి సి.ఎం.కేశవులు (డాక్యుమెంట్ రైటర్ బుజ్జి) నాగరాజు, కోశాధికారి విఆర్ఓ భాస్కర్‌ను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో వుంటున్నందున వీరికి రెవెన్యూ యంత్రాంగం సైతం గౌరవ ప్రదమైన స్థానాన్ని అప్పగించినట్లు తెలిపారు. ఇటు ప్రజలకు, అటు రెవెన్యూ ఉద్యోగులకు తమవంతు సహకారం అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. శ్రీనివాస నిలయం సిబ్బంది ఏ.శ్రీనివాసులు (శీను), సి.ఎం.భాస్కర్, పి.నరేష్, డి.శివశంకర్ రెడ్డి, నంద్యాల శేఖర్, పాల్గొన్నారు.

## బాలభవన్ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలో బంగారుపతకాలు

చిత్తూరురూరల్, జనవరి 9 ప్రభాతవార్త: జిల్లా బాలభవన్ విద్యార్థులు చిత్రించిన చిత్రాలకు కోనసీమ చిత్ర కళాపరిషత్ అమలాపురం బంగారు, వెండి పతకాలను అందజేసినట్లు జిల్లా బాలభవన్ చిత్రలేఖన శిక్షకులు కె.రామచంద్రారెడ్డి తెలిపారు. ఎస్. భరత్, ఎస్.ఎం. రఫీ, ఆర్. భవ్య, ఆర్. వంశీ, ఎస్.కళ్యాణి, జయశ్రీ. శ్రీశైలం విద్యార్థులు బంగారుపతకాలు, చారు లత, లక్ష్మీనరసింహచైతన్యలు సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. కాగా విద్యార్థులకు చిత్తూరు డివైఇవో విజయేంద్రరావు, ఎంఇవో సెల్వరాజ్ చేతుల మీదుగా పతకాలను అందజేసారు.

## ఎస్సీ, ఎస్టీలకు 8వ విడత భూపంపిణీ

**- గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్**



కోట, జనవరి 9 ప్రభాతవార్త : ఎస్సీ, ఎస్టీలకు 8వ విడత రాష్ట్రప్రభుత్వం భూపంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ చెప్పారు. సోమవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో గ్రీవెన్స్‌డేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ అనంతరం రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఎస్సీ, ఎస్టీలకు 8వ విడత భూపంపిణీ జరుగుతుందని చెప్పారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా సాగులో ఉన్న అసైన్‌మెంట్, ప్రభుత్వ భూములు, సిజెఎఫ్ఎస్ భూములను గుర్తించి అర్హులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనికి అనుగుణంగా గూడూరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించాలని రెవెన్యూ అధికారులకు సూచించామన్నారు. కోట మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సాగరమాల ప్రాజెక్టు ద్వారా చిల్లకూరు, కోట, నాయుడుపేట, ఓజిలి మండలాల మీదుగా కృష్ణపట్నం పోర్టుకు నాలుగులైన్లు, ఆరు లైన్లు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. భూసేకరణలో నష్టపోయిన వారికి ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అవసరమైన ప్రదేశాల్లో స్మశానవాటికల నిర్మాణానికి 25 నుంచి 50 సెంట్లు భూమి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. చిన్న సన్నకారు రైతులు ఎటువంటి రుసుము లేకుండా సాదాబైనామా ద్వారా పొలాలకు పాస్‌పుస్తకాలు పొందవచ్చని తెలిపారు. అలాగే ప్రతినెలా 30న సివిల్ రైట్స్‌డేను మండలస్థాయి అధికారులు ఖచ్చితంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి బల్లి కల్యాణ చక్రవర్తి, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవాని, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 2014 కేసులో ఒకరికి ఆరునెలల జైలుశిక్ష

తడ, జనవరి 9 ప్రభాతవార్త : తడ పంచాయతీ పరిధిలో 2014లో జరిగిన బెదిరింపు కేసుకు సంబంధించి సోమవారం కండ్రిగ ప్రసాద్‌కు ఆరు నెలల జైలుశిక్ష విధించారు. పోలీసుల కథనం మేరకు, అప్పట్లో బద్దెపూడి సులోచన అనే మహిళ తన స్థలం ఆక్రమించి తనను బెదిరించినట్లు కండ్రిగ ప్రసాద్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసి ఉంది. ఈ కేసుకు సంబంధించి విచారణ జరగ్గా, సోమవారం సూళ్లూరుపేట మేజిస్ట్రేట్ అనిల్‌కుమార్ ప్రసాద్‌కు 2500 రూపాయల అపరాధం, ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

## పోలీసుల అదుపులో తెలుగు తమ్ముళ్లు

**- శాంతిపురం ఘటనల్లో అరెస్టులకు సిద్ధం**



కుప్పం, జనవరి 9 ప్రభాతవార్త : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన సందర్భంగా శాంతిపురం మండలంలో చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు నాలుగు కేసులు నమోదు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదైన, మరికొందరు తెలుగుదేశం నేతలను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే శాంతిపురం, రామకుప్పం మండలాలకు చెందిన నలుగురు తెలుగుదేశం కార్యకర్తలను పోలీసులు అదుపులో తీసుకున్నారు. సమాచారం తెలుసుకున్న చంద్రబాబు కార్యదర్శి మనోహర్ సోమవారం ఉదయం స్థానిక రూరల్ సిఐ కార్యాలయం వద్దకు చేరుకుని రూరల్ సిఐ రియాజ్ అహ్మద్‌తో చర్చించారు. ఏయే సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. కాగా సంఘటనలతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను సైతం పోలీసులు అదుపులో తీసుకోవడం జరిగిందని చంద్రబాబు కార్యదర్శి మనోహర్ తెలిపారు. కాగా చంద్రబాబు పర్యటన సందర్భంగా గంగవర ం సిఐ అశోక్‌కుమార్ ఫిర్యాదుతో ఓ కేసు నమోదైంది. దీంతో పాటు మరో మూడు కేసులు సైతం నమోదయ్యాయి. సుమారు యాభైమందికి పైబడిన తెదేపా నేతలు, కార్యకర్తలపై వివిధ సెక్షన్లలో కేసులు నమోదయ్యాయని తెలిసింది. కాగా పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో ఇప్పటికే అజ్ఞాతంలో వెళ్లిన తెదేపా నేతల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నట్లు సమాచారం.

## రాయలసీమ బిసీ అధికార ప్రతినిధిగా నారాయణస్వామి



బంగారుపాళ్యం, జనవరి 9 ప్రభాతవార్త: జాతీయ బిసీ సంక్షేమ సంఘ రాయలసీమ అధికార ప్రతినిధిగా బంగారు నారాయణస్వామిని ఆ సంఘ అధ్యక్షులు ఎంపి కృష్ణయ్య నియమించారు. అలాగే చిత్తూరు జిల్లా బిసీ సంక్షేమ సంఘ మహిళా అధ్యక్షురాలిగా దేవి నియమితులయ్యారు. నూతనంగా నియమించబడిన నారాయణస్వామి, దేవిలను సోమవారం బంగారుపాళ్యంలో జిల్లా బిసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు లక్ష్మీప్రసన్నకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపిపి అమరావతమ్మ, తగ్గువారిపల్లి సర్పంచ్ వాణిప్రియ, పలువురు బిసీ నాయకులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి వెండి వినాయకుని విగ్రహం విరాళం



కాణిపాకం, జనవరి 9 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు ఓ భక్తుడు వెండి వినాయకుని విగ్రహాన్ని విరాళంగా అందజేశారు. ఈమేరకు తెలంగాణా రాష్ట్రం కరీంనగర్‌కు చెందిన అనిల్‌కుమార్ అనే భక్తుడు సుమారు కిలో వెండితో 80 వేల రూపాయలు వెచ్చించి ప్రత్యేకంగా ఈయారు చేయించిన వెండి వినాయకుని విగ్రహాన్ని ఆలయానికి విరాళంగా అందజేశారు. దాతలు ఈ విగ్రహాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండ పాణిలకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I,KATTA RAMA PRASAD (Old Name) R/o 4/277, Dwaraka Nagar, Gopavaram, Proddatur, YSR Dist, A.P.. Have Changed my Name as KATTA RAMA PRASAD (New Name) S/o KATTA SURAIAH

